క్లుప్తంగా

రక్తదాన శిబిరం



జనగామ: మహ్మద్ ప్రవక్త జన్మదినం(మిలాద్ ఉన్ నబీ) పురస్కరించుకుని పట్టణంలోని జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో హం సాత్ ఫౌండేషన్, టీఎస్ మీసా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సీఐ దామోదర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఎండీ యాకుబ్ పాషా, టీఎస్ మీసా జిల్లా అధ్యక్షుడు అంకుశవాలి, కోశాధికారి ఎండీ అఫీజ్, రాష్ట్ర కో ఆర్డినేటర్ తహసీన్, రాష్ట్ర కార్యదర్శి ముస్తాహిజొద్దీన్, ఖలీల్ అహ్మద్, ఎస్‌డీ ఇంతియాజ్, ఎండీ.మేరాజ్ ఉర్ రెహమాన్, సాదిక్ ఉర్ రహ్మాన్, న్యాయవాది ఎండీ.జమాల్ షరీఫ్, మసిఉర్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



పాలకుర్తి టౌన్: చాకలి ఐలమ్మ మనువరాలు చిట్యాల శ్వేతను ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర మహిళ కమిషన్ సభ్యురాలుగా ప్రకటించడంతో సోమవారం మండల కేంద్రంలో అమె నివాసంలో మండల కాంగ్రెస్ నాయకులు మొగుళ్ళ కుమార్, యాకయ్య, సలేంద్ర శ్రీనివాస్ శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐలమ్మ మనువరాలికి కాంగ్రెస్ ప్రభుత్వం ముసుచిత స్థానం కల్పించిందని అన్నారు.

గుంతల పూడ్చివేత

రఘునాథపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో నిమజ్జనానికి గణనాథులు తరలి వెళ్లే రోడ్లపై గుంతలు లేకుండా పోలీసులు, పంచాయతీ కార్యదర్శులు తగు చర్యలు చేపట్టారు. సోమవారం మండల కేంద్రంలోని శనిగ చెరువులో నిమజ్జనానికి వెళ్లే రోడ్డు గుంతలమయమై ఉండటంతో ఎస్సై డి.నరేశ్, పంచాయతీ కార్యదర్శి కవితలు ట్రాక్టర్ల ద్వారా గుంతలు పూడ్చి చదును చేయించారు. పలు గ్రామాల్లో గణనాథులను శోభాయాత్రగా తరలించి చెరువుల్లో నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు తగు చర్యలు తీసుకున్నారు.

జాతీయ జెండాలను ఎగురవేయాలి

బచ్చన్నపేట: తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల గ్రామ పంచాయతీ కార్యాలయాల ఎదుట నేడు (మంగళవారం) జాతీయ జెండాలను ఎగురవేయాలని ఎంపీడీఓ మల్లికార్జున్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద గ్రామ ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఉదయం 9.10 గంటలకు ఆవిష్కరించాలని చెప్పారు. ఈ జెండావిష్కరణలో గ్రామస్తులు పాల్గొనేలా చూడాలన్నారు.

ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి స్థల పరిశీలన

తరిగొప్పుల: మండలకేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం నిర్మాణానికి కావాల్సిన అనువైన స్థలాన్ని రెవెన్యూ అధికారులు పరిశీలించారు. వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి ఆధ్వర్యంలో సోమవారం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గుజ్జు రవీందర్ సర్వేనంబర్ 275లో గల ప్రభుత్వ భూమిని పరిశీలించారు. కార్యక్రమంలో వగలబోయిన యాదగిరి, పండుగ కనుకయ్య, మంద చంద్రయ్య, సిరిగిరి దాసు, ఎర్రవెల్లి పోషయ్య, పోషిరెడ్డి పాల్గొన్నారు.

నివాళి



లింగాలఘణపురం: మండలంలోని నెల్లుట్లకు చెందిన తెలంగాణ రాష్ట్ర ఉత్తమ కళాకారిణి బండి రాములమ్మ ఆదివారం గుండెపోటుతో మృతి చెందింది. కాగా, సోమవారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చారు. బీఆర్ఎస్ నాయకులు గండి యాదగిరి, ఉడుగుల భాగ్యలక్ష్మి, నల్ల రాహుల్, లింగమూర్తి, మల్లికార్జున్, అశోక్, శ్రీహరి, సుధీర్, ప్రసాద్ ఉన్నారు.

ఆర్థికసాయం

దేవరుప్పుల: మండలంలోని బంజరలో కాంగ్రెస్ నాయకురాలు కేలోత్ మంగమ్మ మృతి చెందింది. కాగా, బాధిత కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు సోమవారం పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. పార్టీ గ్రామ అధ్యక్షుడు దేవర వీరస్వామి, బానోత్ రామచంద్రు, యాకస్వామి, వెంకన్న, నరేందర్ ఉన్నారు.

గంగమ్మ ఒడికి గణపయ్య

జనగామ: బీరప్పగడ్డ మండపం వద్ద కళాకారులతో నిర్వాహకులు



జఫర్‌గఢ్: రూ.1.53లక్షలకు లడ్డూ దక్కించుకున్న అంచూరి యుగేందర్ కమల దంపతులు



నర్మెట: రూ. 30 వేలకు లడ్డూ దక్కించుకున్న భక్తుడు సంతోష్



జనగామ: వేలంలో రూ.22,001కు లడ్డూ దక్కించుకున్న గాజుల లక్ష్మీనారాయణ



నవరాత్రులు భక్తులచే ఘనమైన పూజలందుకున్న గంగమ్మ తనయుడు బొజ్జగణపయ్య గౌరమ్మ ఒడికి చేరుకున్నాడు. జిల్లా వ్యాప్తంగా వాడవాడలా ఏర్పాటు చేసిన గణపతులతో భక్తి పారవశ్యంలో మునిగి తేలిన భక్తులు అంతే భక్తిశ్రద్ధలతో కోలాటాల నడుమ చెరువులు, కుంటల్లో సోమవారం నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా అన్నదానాలు, ప్రసాద వితరణలతో పాటు వినాయకుడి లడ్డూల కొనుగోలుకు భక్తులు ఆసక్తి కనబరిచారు. మండపాల వద్ద గణపతి లడ్డూను పలువురు వేలంపాటలో దక్కించుకున్నారు. కాగా, నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా పోలీసులు బందోబస్తు చేపట్టగా, ట్రాన్స్‌కో, రెవెన్యూ, పంచాయతీరాజ్, విద్యుత్‌శాఖ, గ్రామ పంచాయతీ అధికారులు, సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. అర్ధరాత్రి వరకు గణనాథులను నిమజ్జనం చేశారు.

\- సాక్షి నెట్‌వర్క్



జనగామ: మార్కెట్ రోడ్డు యూత్ గణేశ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళహారతులతో శోభాయాత్ర



స్టేషన్‌ఘన్‌పూర్: పుట్టలమ్మ చెరువు వద్ద నిమజ్జనం



జనగామ: శ్రీనగర్‌కాలనీలో..



జనగామ రూరల్: వీవర్స్ కాలనీలో పూజలో మహిళలు



పాలకుర్తి టౌన్: లడ్డూ దక్కించుకున్న బండి రాజు



స్టేషన్‌ఘన్‌పూర్: పుట్టలమ్మ కుంట వద్ద పర్యవేక్షిస్తున్న ఆర్డీఓ వెంకన్న, ఏసీపీ భీమ్‌శర్మ తదితరులు



నర్మెట: కోలాటం ఆడుతున్న మహిళలు



చిల్పూరు: చిన్నపెండ్యాల బీసీ కాలనీలో పూజలు



స్టేషన్‌ఘన్‌పూర్: పుట్టలమ్మ చెరువు వద్ద డీసీపీ రాజమహేంద్రనాయక్ తదితరులు



రఘునాథపల్లిలో.. ఆర్యవైశ్య సంఘం నాయకులు



నర్మెట: వెల్దండలో బహుమతుల ప్రదానం



జఫర్‌గఢ్ చెరువు వద్ద వినాయకుడితో భక్తులు



దేవరుప్పుల: వాగులో నిమజ్జన ప్రదేశాన్ని పరిశీలించిన ఏసీపీ నర్సయ్య



పాలకుర్తి: తీగారంలో గణపతిని నిమజ్జనానికి సైకిల్‌పై తీసుకెళ్తున్న చిన్నారులు



లింగాలగణపురంలో..



జనగామ: లయన్స్ క్లబ్ డైమండ్స్ ఆధ్వర్యంలో నిమజ్జన భక్తు లకు వాటర్ బాటిల్స్ పంపిణీ



బచ్చన్నపేట: బండనాగారంలో అన్నదానం..



స్టేషన్‌ఘన్‌పూర్: శివునిపల్లిలో..



పాలకుర్తి టౌన్: నిమజ్జనం ప్రదేశంలో అధికారులు, సిబ్బంది



రఘునాథపల్లి: పూజలో కుమార్‌గౌడ్ తదితరులు



జఫర్‌గఢ్‌లో..



దేవరుప్పుల: గణేశ్ నిమజ్జన ఊరేగింపు



బచ్చన్నపేట: వినాయక ఊరేగింపులో భక్తులు

పాల ఉత్పత్తిదారుల సంక్షేమానికి కృషి..



దేవరుప్పుల : పాల ఉత్పత్తిదారుల సంక్షేమానికి కృషి చేస్తానని విజయ డెయిరీ పాల ఉత్పత్తిదా రుల సంఘం జిల్లా అధ్యక్షుడు కాసారపు ధర్మారెడ్డి అన్నారు. సోమవారం ఆయనను కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, సీతారాంపురం పాల కేంద్రం వద్ద సన్మానించారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు పెద్దపీట వేస్తూ ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేసిందన్నారు. వినియోగదారుల సంక్షేమంతోపాటు ఉత్పత్తిదా రులకు గిట్టుబాటు ధర కల్పించేలా ప్రస్తుత ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి న్యాయపరమైన హక్కులను సాధించుకుందామన్నారు. ఉప్పల సురేష్‌బాబు, భాషిపాక కొండయ్య, గులాం రసూల్, బస్వ సోమయ్య, రతన్‌జీ, నాగరాజు, ధరావత్ యాకన్న తదితరులు పాల్గొన్నారు.

బీసీలు రాజ్యాధికారం సాధించాలి

రఘునాథపల్లి: బీసీలు ఐక్యమత్యంతో ముందుకు సాగుతూ రాజ్యాధికారం సాధించాలని బీసీ రాజ్యాధికార సమితి జిల్లా ప్రచార కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీసీలు ఏకతాటిపై నిలిస్తే రాజ్యాధికారం వస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా వెంటనే బీసీల కులగణన చేపట్టాలని కోరారుజ తెలంగాణ కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయమన్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ నెల 21న హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై నిర్వహించనున్న లక్ష్మణ్‌బాపూజీ వర్ధంతి వేడుకలకు బీసీలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

'లబ్ధిదారుల జాబితా విడుదల'

చిల్పూరు: కాంగ్రెస్ ప్రభుత్వం అందించే రూ. 500 సబ్సిడీ సిలిండర్ల లబ్ధిదారుల జాబితాను పీఏసీఎస్ డైరెక్టర్ ఊమ్లానాయక్ విడుదల చేశారు. మండలంలోని ఫత్తేపూర్ గ్రామంలో సోమవారం గ్రామ పంచాయతీ వద్ద మాజీ సర్పంచ్ రూప్లానాయక్, రేషన్ షాపు డీలర్ ప్రతాప్ సింగ్‌తో కలిసి వివరాలను వెల్లడించారు. బాలునాయక్, బాలోజీ పాల్గొన్నారు.

రేషన్ బియ్యం స్వాధీనం

దేవరుప్పుల: మండలంలోని సీత్యతండాకు చెందిన గుగులోత్ యాకు ఇంట్లో రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ చేశారన్న సమాచారంతో తనిఖీ చేయగా మూడున్నర క్వింటాళ్ల బియ్యం లభించినట్లు ఎస్సై ఊర సృజన్‌కుమార్ తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా రేషన్ బియ్యం అమ్మినా, కొనుగోలు చేసినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

వెంకటాద్రిపేటలో..

చిల్పూరు: మండలంలోని వెంకటాద్రిపేట గ్రామంలో రేషన్ బియ్యంతో ఆటో ట్రాలీ వెళ్తున్నట్లు పక్కా సమాచరం మేరకు స్థానిక ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్ సోమవారం స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదాద్రిభువనగిరి జిల్లాలోని పుట్టగూడేనికి చెందిన భూక్య గణేష్, భూక్య శేకర్, తుర్కపల్లికి చెందిన మాలోత్ రమేష్‌లు గ్రామాల్లో రూ. 26 వేల విలువైన 10 క్వింటాళ్ల రేషన్ బియ్యం కొనుగోలు చేసి ఆటో ట్రాలీలో తరలిస్తుండగా పట్టుకున్నట్లు చెప్పారు. ఆటో ట్రాలీనీ సీజ్ చేసి, ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఏఎస్సై జయకుమార్, వీరన్న, మేకల యాదగిరి ఉన్నారు.

ఉపాధి హామీ పనులపై సోషల్ ఆడిట్



మాట్లాడుతున్న డీఆర్‌పీ శివకుమార్

స్టేషన్‌ఘన్‌పూర్: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన పనులపై స్టేషన్‌ఘన్‌పూర్, చంద్రుతండా, తానేదార్‌పల్లి, సముద్రాల గ్రామాల్లో సోమవారం సామాజిక తనిఖీ సమావేశాలను నిర్వహించారు. ఘన్‌పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సోషల్ ఆడిట్ సమావేశంలో డీఆర్‌పీ శివకుమార్ ముఖ్య అతిథిగా హాజరై ఎంపీడీఓ, ఈజీఎస్ ఏపీఓ సమక్షంలో ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ చేపట్టారు. ఈజీఎస్‌లో 2023 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31 వరకు చేపట్టిన పనులను పారదర్శకంగా తనిఖీ చేసినట్లు తెలిపారు. మస్టర్ల నిర్వహణలో కాస్త లోపాలున్నాయని, చేసిన పనుల కొలతల్లో, కూలీల సంతకాల్లో కొద్ది తేడాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈజీఎస్ పనులను ఫీల్డు అసిస్టెంట్లు బాధ్యతగా చేయించాలని, చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. గత ఏడాది చేపట్టిన ఈజీఎస్ పనులపై ఈనెల 18న స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఓపెన్ సోషల్ ఆడిట్ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయశ్రీ, ఈజీఎస్ ఏపీఓ ప్రేమయ్య, పంచాయతీ కార్యదర్శులు సీహెచ్.లింగయ్య, సత్యనారాయణ, ఏఈ కిరణ్‌కుమార్, ఫీల్డు అసిస్టెంట్ రాజయ్య, జూనియర్ అసిస్టెంట్‌లు మంజుల, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బాడీ ఫ్రీజర్‌కు రూ.70వేల సాయం

లింగాలఘణపురం: మండలంలోని నెల్లుట్లలోని ముస్లింలకు బాడీఫ్రీజర్ కొనుగోలుకు మాజీ జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి సోమవారం రూ.70వేల సాయం అందజేశారు. అదేవిధంగా మీలాద్ ఉన్ నబీ పర్వదినంలో పాల్గొని నూతనంగా పునర్నిర్మించిన మసీద్ హాల్‌ను ఆయన ప్రారంభించారు. ముస్లింల కోరిక మేరకు ఫ్రీజర్ కొనుగోలుకు రూ.70వేల చెక్కును అందించారు. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు శివకుమార్, స్థానిక గ్రామశాఖ అధ్యక్షుడు అశోక్‌కుమార్, మాజీ సర్పంచ్ గణపతి, నాయకులు ప్రవీణ్, రాజు, బాలరాజు, నాగరాజు, మోహన్, వీరస్వామి, సిద్దు, అనిల్ పాల్గొన్నారు.



రూ.70వేల చెక్కును అందజేస్తున్న వంశీధర్‌రెడ్డి

బహిరంగ సభను జయప్రదం చేయాలి

తరిగొప్పుల: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం పక్షోత్సవాలు పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ధర్మ కొండల్‌రెడ్డి గ్రౌండ్‌లో జరిగే ముగింపు ర్యాలీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు భూక్య చందు నాయక్ పిలుపునిచ్చారు. మండలకేంద్రంలోని హమాలీ సంఘం కార్యాలయంలో సోమవారం బహిరంగ సభ కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం అంటరానితనం పోవాలని మట్టి మనుషులను తట్టి లేపిన వీరతెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల త్యాగాలను భవిష్యత్ తరాలకు తెలియజేయడానికి ఈ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని తెలిపారు. బుచ్చయ్య, రమేష్, రాజు, యాదగిరి పాల్గొన్నారు.



తరిగొప్పుల: కరపత్రాలను ఆవిష్కరిస్తున్న చందునాయక్ తదితరులు

ఇంటింటా ప్రచారం

జనగామ రూరల్: రైతాంగం పోరాట పక్షోత్సవాల ముంగింపు సభను జయప్రదం చేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాశ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం బహిరంగ సభను విజయవంతం చేయాలని పట్టణంలోని పలు కాలనీల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అంజయ్య, సైదులు, ఎల్లయ్య, యాకయ్య, మధు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

పాలకుర్తి: దేశంలో మతోన్మాదం, కార్పొరేట్ సంస్థల దోపిడీకి వ్యతిరేకంగా ప్రజలు పోరాటాలు నిర్వహించాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు రాపర్తి సోమయ్య, జిల్లా కమిటీ సభ్యుడు చిట్యాల సోమన్నలు అన్నారు. పాలకుర్తిలో పలు చోట్ల ప్రచారం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం 17న జిల్లా కేంద్రంలో జరిగే సాయుధ పోరాట పక్షోత్సవ సభ కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. సీపీఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, కె భిక్షపతి, ఎం. సోమయ్య, ఎం. శ్రీకాంత్ పాల్గొన్నారు.

రంగరాయగూడెంలో..

స్టేషన్‌ఘన్‌పూర్: జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించనున్న వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పక్షోత్సవాల ముగింపు బహిరంగ సభను పార్టీ శ్రేణులు, ప్రజాసంఘాలు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి మునిగెల రమేశ్ కోరారు. మండలంలోని రంగరాయగూడెంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడారు. ఇలిషన్, రాములు, నర్సింహులు, పాల్గొన్నారు.

పోరాటవీరుల త్యాగాలను మరవొద్దు

బచ్చన్నపేట: భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తికి పోరాటాలు చేసిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుల త్యాగాలను మరవొద్దని సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అన్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించే బహిరంగ సభకు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కరపత్రాలను విడుదల చేశారు. ఎల్లయ్య, సమ్మయ్య, బుచ్చిరెడ్డి, కనుకయ్య ఉన్నారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి: జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించనున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరుల పక్షోత్సవ ముగింపు ర్యాలీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పొదల నాగరాజు పిలుపునిచ్చారు.

దేవరుప్పులలో..

దేవరుప్పుల: శ్రామిక జన రాజ్యాధికారం కోసం ఎర్రజెండా చేతబూని సాయుధ పోరాటయోధులుగా చరిత్రలో లిఖించబడిన వారిని స్మరించుకునే తెలంగాణ విమోచన దినోత్సవ సభను జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి జీడి ఎల్లయ్య పిలుపునిచ్చారు. నేడు (మంగళవారం) కామారెడ్డిగూడెం బస్‌స్టేజీ వద్ద మధ్యాహ్నం 1 గంటకు షేక్ బందగీ స్మారక స్తూపం వేదికగా దొడ్డి కొమురయ్య, నల్లా నర్సింహులు, జాటోత్ ఠాణునాయక్, చాకలి ఐలమ్మలను స్మరించుకునే సభకు సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసారావు, జనగామ మాజీ ఎమ్మెల్యే, సీపీఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి తదితరులు రానున్నట్లు పేర్కొన్నారు.

జీఓ 33ను వెంటనే రద్దు చేయండి

పాలకుర్తి టౌన్: తెలంగాణ వైద్య విద్యార్థులకు శాపంగా మారిన జీఓ 33ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని బీఆర్ఎస్‌వీ నియజకవర్గ కన్వీనర్ పోశాల పవన్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణలో పుట్టిన విద్యార్థులు ఇతర రాష్ట్రంలో చదివితే స్థానికత వర్తించకుండా జీవో33 ద్వారా కన్వీనర్ కోటా సీట్లు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని, ప్రైవేట్ మెడికల్ కాలేజీలకు లబ్ధి చేకూర్చే కుట్ర దాగి ఉందని అన్నారు. జీఓ 33 రద్దు చేసి చేయాలన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

పాలకుర్తి టౌన్: మండల కేంద్రంలో ఇటీవ రోడ్డు ప్రమాదంలో మృతి చెందని నసీమా కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమండ్ల ఝాన్సీరెడ్డి సోమవారం పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈసందర్భంగా మృతురాలి కుటుంబంలో ఒకరి ఉపాధి అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన ఆరూరి సోమయ్య మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను ఝాన్సీరెడ్డి పరామర్శించారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పనులు 15 రోజుల్లో పూర్తి చేయాలి..

ఎమెల్యే క్యాంపు కార్యాలయం పనులను 15 రోజుల్లో పూర్తి చేయాలని ఝాన్సీరెడ్డి అధికారులను ఆదేశించారు. నియోజవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ఝాన్సీరెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన అందుబాటులో ఉండే విధంగా పాలకుర్తి నుంచి పాలన కొనసాగిస్తామని తెలిపారు.హనుమండ్ల తిరుపతిరెడ్డి, రాపాక సత్యనారాయణ, గిరగాని కుమారస్వామి, మాజీ ఎంపీపీలు తదితరులు ఉన్నారు.

